నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
18 జనవరి
2024
పేజీలు 10
## అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



అంబేద్కర్ భావజాలంతో అన్ని వర్గాలకు

## సంక్షేమ ఫలాలు

పేదరికం విద్యకు అడ్డుకాకూడదు

కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నాం

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

ఆదిమూలపు సురేష్

● వివరాలు 2లో

ఉమ్మడి గుంటూరు జిల్లా లో బాల కార్మికుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పొట్టగడవటం కష్టమైన అనేకమంది తల్లిదండ్రులు పిల్లల్ని చదువులు మానేయించి కార్మికులుగా మార్చేస్తున్నారు. పలక, బలపం పట్టి ఉత్సాహంగా ఆటపాటతో చదువుకోవాల్సిన చిన్నారులు పలుగు పారా ఎత్తి, తాపీ పట్టి, బొచ్చెలు మోస్తూ, రాళ్లు కొడుతూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. సగటు మనిషి జీవనం ముందుకు సాగటం కష్టమైన తరుణంలో కోట కూడు గడవక పిల్లల చేత వెట్టి చాకిరీ చేయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బాల కార్మికులను గుర్తించి వారిని చదువు వైపు దృష్టి మరల్చటానికి ఆ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బాల కార్మికుల హక్కులు, వారికోసం రూపొందించిన చట్టాలను అధికారులే నిర్వీర్యం చేస్తున్నారనటంలో ఎలాంటి సందేహం లేదు. వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవడానికి కార్మిక శాఖ అధికారులు భయపడిపోతున్నారు.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



- బడికి దూరమవుతున్న బాల్యం
- కొరవడుతున్న పురోగతి
- చేష్టలుడిగిన కార్మిక శాఖ
- బాల కార్మికుల లెక్కలు తేల్చడంలో విఫలం
- నిర్వీర్యంగా మారిన బాల కార్మిక చట్టాలు

# సతికిలబడుతున్న

## బాల కార్మిక చట్టాలు..!!

2లో



# సతికిలబడుతున్న బాల కార్మిక చట్టాలు..!!



## బడికి దూరమవుతున్న బాల్యం

## కొరవడుతున్న పురోగతి

## చేష్టలుడిగిన కార్మిక శాఖ

## బాల కార్మికుల లెక్కలు తేల్చడం లో విఫలం

## నిర్వీర్యంగా మారిన బాల కార్మిక చట్టాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బాలకార్మికులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగి పోతున్నారు. వారి కోసం రూపొందించిన చట్టాలు చతికిల పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక శక్తిలో వేలమంది మంది బాలలు ఉన్నారు. ప్రతి 11 మంది పిల్లల్లో ఒకరు వెట్టి చాకిరీ చేస్తూ మగ్గిపోతున్నారు.. దీంతో బాలకార్మిక వ్యవస్థకు అంతం లేకుండా పోయింది. బాలకార్మికుల సంఖ్యపై ప్రభుత్వం వద్ద ఎలాంటి గణాంకాలూ అందుబాటులో లేవని తెలుస్తోంది. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ సమస్యను పర్యవేక్షిస్తున్న జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు (ఎన్‌సీఎల్‌పీ)కి సరైన నిధుల కేటాయింపులు లేకపోవడమే అందుకు కారణం. 2016లో సమగ్ర శిక్షా అభియాన్‌లో ఎన్‌సీఎల్‌పీని విలీనం చేసినప్పటి నుంచి బాలకార్మికులకు సంబంధించిన రికార్డులు లేవని, వాటి కోసం తరవాతి జనగణన దాకా వేచి చూడాల్సిందేనని గత ఏడాది పార్లమెంటులో పార్లమెంటరీ స్థాయీ సంఘానికి కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీన్నిబట్టి బాలకార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అవగతమవుతోంది. ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం, వార్డు, వీధుల్లో పర్యటించి బాల కార్మికుల లెక్కలు తేల్చాల్సిన అధికార గణం ఇంకా నిద్రావస్థలోనే ఉండిపోయింది.

బాలకార్మికుల గణాంకాల కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘం 14 మంత్రిత్వ శాఖలను సంప్రదించినా సరైన సమాచారం లభించలేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుసుకోవచ్చు.. బాలకార్మికుల కోసం ఎన్‌సీఎల్‌పీ నెలకొల్పిన పాఠశాలలు సైతం మూడు, నాలుగేళ్లు పనిచేసి నిధుల కొరతతో మూతపడ్డాయి.

### చట్టాలున్నా ఫలితమేదీ?

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అయిదు నుంచి 14 ఏళ్ల మధ్య వయసులో వేలమంది బాలలు పనుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.. అదే వయసు వారిలో అనేకమంది చదువు సంధ్య లేక బడి బయట ఉన్నారు. బాలకార్మిక శ్రామిక శక్తిలో 14-17 ఏళ్ల మధ్య వయసు వారు దాదాపు 48 శాతం ఉన్నారని ఇటీవల సేవ్ ది చిల్డ్రన్ సంస్థ లెక్కగట్టింది. వారిలో బాలికల కంటే బాలురే ఎక్కువగా ప్రమాదకర పనుల్లో కొనసాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పిల్లలు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పెద్ద పట్టణాల్లో పనులు ఎక్కువగా లభిస్తున్నందువల్ల చిన్నారుల వలసలు కొనసాగుతున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం- పట్టణీకరణ ప్రాంతాల్లో అయిదు నుంచి 14 ఏళ్ల వయసులోని బాలకార్మికుల్లో 50 శాతం పెరుగుదల కనిపించింది. అయితే దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఉత్తరాదిలో బాలకార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం వంటి కారణాలతో బడి ఈడు పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడానికి తల్లిదండ్రులు వారిని పనులకు పంపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబాల అప్పులు సైతం చిన్నారులను బాలకార్మికులుగా మార్చేస్తున్నాయి. ఏదైనా పనిలో పిల్లలను నియమించడం 2016లో సవరించిన బాల, కౌమారదశ కార్మిక (నిషేధం- నియంత్రణ) చట్టం-1986 ప్రకారం గుర్తించదగిన క్రిమినల్‌నేరం. కర్మాగారాల చట్టం-1948 ప్రకారం గనులు, పేలుడు, మండే పదార్థాల తయారీ సంస్థల్లో, ప్రమాదకర వృత్తుల జాబితాలో చేర్చిన పనుల్లో కౌమారదశలో ఉన్నవారిని నియమించకూడదు. ప్రమాదకర పరిశ్రమల్లో బాలకార్మికులను చేర్చుకోవడాన్ని రాజ్యాంగంలోని 24వ అధికరణ సైతం వ్యతిరేకించింది. దేశవ్యాప్తంగా బాలకార్మికుల్లో 55 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నట్లు ఐఎల్‌ఓ వెల్లడించింది. 63 శాతం బాలకార్మికులు వ్యవసా య, అనుబంధ రంగాల్లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ తెలిపింది. వ్యవసాయేతర ప్ర ధాన రంగాలన్నింటా బాలకార్మికులు కనిపిస్తారు. 2014 డిసెంబరులో అమెరికా కార్మిక శాఖ బాలకార్మికుల ద్వారా ఉత్పత్తయిన వస్తువుల జాబితాను విడుదల చేసింది. వాటి లో 23 రకాలు భారత్‌లో రూపొందుతున్నట్లు వెల్లడించింది.

### సమష్టి కృషి అవసరం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలి. ఉచిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా బడి వయసు బాలలెవరూ విద్యకు, విజ్ఞానార్జనకు దూరం కాకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అనాథలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు జీవనోపాధి కోసం వారు బాల్యంలోనే పనులు చేయకుండా వారికి చేయూత అందించాలి. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడంలో సమాజమే కీలకంగా నిలుస్తోంది. పిల్లల జీవితాలను, సామాజిక పరిస్థితులను బాల కార్మిక వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో తెలియకపోవడం వల్లనే అది ఇంకా ఉనికిని చాటుకొంటోంది. తక్కువ వేతనంతో ఎక్కువ సమయం పనిచేయించుకోవచ్చనే ఉద్దేశంతో యజమానులు పిల్లలను పనుల్లో నియమించుకుంటున్నారు. బాలకార్మికుల నిషేధ చట్టాల గురించి యజమానులకు తెలియజెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ప్రభుత్వ విధులకు ప్రజల మద్దతు తోడైతే బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం పెద్ద కష్టం కాదు. బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనే వాస్తవాన్ని సమాజానికి వివరించి దేశ సౌభాగ్యానికి పిల్లల చదువు, వారి సరైన ఎదుగుదల అత్యంత కీలకమని అర్థమయ్యేలా చేయాలి.

### కొరవడుతున్న పురోగతి

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు 1979లో గురుపాదస్వామి కమిటీని కేంద్రం నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1986లో బాలకార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం తెచ్చారు. ప్రమాదకర వృత్తుల్లో పనిచేస్తున్నవారి పునరావాసంపై దృష్టి సారించేందుకు 1987లో జాతీయ విధానాన్ని రూపొందించారు. 1988 నుంచి కార్మిక, ఉపాధి కల్పనా మంత్రిత్వ శాఖ బాలకార్మికుల పునరావాసానికి పెద్ద సంఖ్యలో పథకాలను అమలు చేసింది. పలు స్వచ్ఛంద సంస్థలు బాలల విద్య, ఇతర వసతుల కల్పనకు కృషిచేసినా ఫలితం దక్కలేదు. బాలకార్మికుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నా పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాల వల్ల పురోగతి కొరవడుతోంది.

### బడికి దూరం

పేదరికం, ప్రభుత్వ అరకొర విద్యా సదుపాయాలు బాల కార్మిక వ్యవస్థ కొనసాగడానికి కారణాలని బీబీసీ నివేదిక నిర్ధారించింది. బాలురతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో బాలికలు చదువుకు దూరమై, ఇంటి పనుల్లో నిమగ్నమవుతున్నారని యునిసెఫ్ గుర్తించింది. పాఠశాల అందుబాటులో ఉన్నా విద్యావ్యయం భరించలేకపోవడం, బడుల్లో ఎదురయ్యే వేధింపులు, లింగ దుర్విచక్షణ వంటి కారణాలతో ఎక్కువ మంది బాలికలు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. పిల్లల సంపాదన కుటుంబ మనుగడకు కీలకమని తల్లిదండ్రులు భావించడమూ పిల్లలు బడికి దూరం కావడానికి ఒక కారణం. కొన్ని కుటుంబాల మొత్తం ఆదాయంలో 25 నుంచి 40శాతందాకా పిల్లల ద్వారానే సమకూరుతున్నట్లు అంచనా....

# అంబేద్కర్ భావజాలంతో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు








**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** డా. బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని సామాజిక న్యాయం సాధికారితలను అన్ని రంగాల్లోను సృష్టించి సంక్షేమ ఫలాలను అన్ని వర్గాలకు అందించే విధంగా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ నెల 19వ తేదీ శుక్రవారం భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనం ప్రారంభోత్సవ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రం లో విద్య, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం తదితర అంశాలపై సీనియర్ ఐఏఎస్ అధికారులు, యూనివర్సిటీల ఆయా విభాగాలకు చెందిన ప్రొఫెసర్లు, మేధావులతో నిర్వహించిన సదస్సుకు మంత్రి ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మయాన్మార్ నుండి వచ్చిన బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదిన జాతి గర్వించదగ్గ మహానేత, రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని, ఆలోచనలను అన్ని రంగాల్లోను అమలు చేస్తు ముందుకు సాగుతున్నామన్నారు. పేదరికం విద్యకు అడ్డుకాకూడదని, ఉన్నత విద్యకు దూరం కాకూడదని కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. బడుగు బలహీన అణగారిన వర్గాల వారికీ సామాజిక న్యాయం అందించాలనే ఆలోచనతో రాజకీయ, సామాజిక, ఆర్థిక విద్య పరమైన అంశాలలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ చిట్టచివరి కుటుంబానికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. జవాబుదారీతనం, పారదర్శకత, అవినీతిరహిత సమర్ధవంతమైన పరిపాలనను జగనన్న ప్రభుత్వం ద్వారా చేరువచేశామన్నారు. సమాజంలోని అసమానతలకు పేదరికం ప్రధాన కారణంగా గుర్తించి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కేంద్రప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని తీసుకువస్తే మన ప్రభుత్వం అమలు చేస్తూ ప్రాధమిక స్థాయి నుండే ఆంగ్ల విద్యలో భోదిస్తున్నామన్నారు. యువతకు మనం ఇచ్చే ఆస్తి చదువే అని భావించి దానిపై పెట్టే ఖర్చు వారి భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడిగా భావించి నాడు-నేడు, జగనన్న విద్య దీవెన, జగనన్న వసతి దీవెన వంటి పథకాల ద్వారా నిరుపేద పిల్లలకు సైతం నాణ్యమైన విద్యను అందిస్తునామన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా అంబేద్కర్ స్ఫూర్తితో 70 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారిని క్యాబినెట్, కార్పొరేషన్ చైర్మన్లు, పాలక మండలి సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు గౌరవప్రదమైన జీవితం గడపాలని ఉన్నతి పథకం, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలను అందిస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సర్వోత్తమమైన మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. దేశంలో అసమానతలను రూపుమాపడానికి పేదవారి స్థితిగతులు మెరుగుపరచడానికి రాజ్యాంగ వ్యవస్థ ద్వారా హక్కు, అవకాశం కల్పించిన వ్యక్తి డా. బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని, సామాజిక న్యాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని పాలన చేస్తున్న వ్యక్తి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని అన్నారు. విద్యకు కోట్లాది రూపాయలు వెచ్చించి నిరుపేద పిల్లల స్థితిగతులను మెరుగుపరుస్తూ అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తున్నామన్నారు. గత పాలకులు డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిర్లక్ష్యం చేశారన్నారు. సమాజంలోని అసమానతలను తొలగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మన రాష్టంలో వీరాజిల్లుతుందని, ఆయన ఆలోచనలతో పాలన చేస్తు చరిత్ర పుటల్లో ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి తన పేరు లిఖించుకున్నారని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ శాసన సభ్యులు మల్లాది విష్ణు వర్ధన్, సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకరావు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, పంచాయితీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ సెక్రటరీ సునీత, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఎం.డి.గంధం చంద్రుడు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ జి. వీరపాండియన్, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఉన్నారు. విద్య, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం అంశాలపై సదస్సు నిర్వహించారు. హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ సెక్రటరీ సునీత ఆధ్వర్యంలో విద్యపై నిర్వహించిన సదస్సులో ఉన్నత విద్య మాజీ కార్యదర్శి ఆర్. సుబ్రమణ్యం, ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్, ఏ ఎన్ యు వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్ ఉపన్యసించారు.

# రేపే అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సామాజిక సమతా సంకల్పం సభ, సామాజిక న్యాయ మహా శిల్పం పేరుతో "డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ" పోస్టర్‌ను రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్,ఎంపీ నందిగాం సురేష్, మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మహా శిల్పం.. గొప్ప సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా నిలుస్తుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను తూచా తప్పకుండా పూర్తిస్థాయిలో అమలు చేసి.. బడుగు, బలహీన, దళిత వర్గాలకు ఉన్నత అవకాశాలు కల్పించి అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మహిళా సాధికారత, సామాజిక సాధికారత, దళితులను రాజ్యాధికారంలో భాగం చేయటం ఉండే లక్ష్యాలను సీఎం జగన్ కొనసాగిస్తున్నారని వివరించారు. ఈనెల 19న రాష్ట్ర చరిత్రలోనే అద్భుత ఘట్టంగా జరుగుతున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని.. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు, రాష్ట్రస్థాయి ఎస్సీ నేతలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరసన ర్యాలీ



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** నందిగామలో అంగన్వాడి వర్కర్స్ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద నిర్బంధాలు ప్రయోగించి అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమాన్ని నీరు గారిచే విధంగా అంగన్వాడి ఉద్యోగులకు సోకజు నోటీసులు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. దానికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అందరూ నందిగామ లో ధర్నా చేసే టెంట్ వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి ఐసిడిఎస్ ఆఫీసు దగ్గరికి వెళ్లి ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానం ఇస్తూ వ్యక్తిగతంగా అర్జీలు ఇవ్వటానికి వెళ్ళటం జరిగింది తక్షణమే అంగన్వాడికి ఇచ్చిన సోకాజ్ నోటీసులు ఉపసంహరించుకొని అంగన్వాడీ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కోల్లి సరళ,మహాలక్ష్మి, వెంకట్రావమ్మ, సుజాత, వేణు, పిచ్చయ్య, వనిత,వాసవి,పుల్లమ్మ, విజయ, ఖాచ్యయిని, మేరి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ కర్రీ వెంకటేశ్వరరావు చనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎం రబ్బాని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం నాడు వైసిపి పార్టీ పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.ఎం రబ్బాని ఆ పార్టీని విడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ నేతలు, పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి ఆయనని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రబ్బాని క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన వ్యక్తి,వైసీపీ పార్టీ విధివిధానాలు,వారు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను చూసి సహించలేక ఆ పార్టీని వీడి ఈ రోజు తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన సందర్భంగా ఆయనను తెలుగుదేశం పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు దులహన్ స్కీం, దుకాణ్ మకాన్,రంజాన్ తోఫా మైనారిటీ విద్యార్థుల ఉన్నత చదువులకు విద్యార్థులను విదేశాలకు పంపించడం జరిగినది, మైనారిటీ లోన్లు ఇలా మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. వైసిపి పార్టీలో మైనారిటీలకు సముచిత స్థానం లేదు. మాట తప్పటం మడమ తిప్పడం వైసిపి పార్టీ నైజం,ఒక్క ఛాన్స్ మాయలో అన్ని వర్గాల వారు వైసీపి పాలనను నమ్మి మోసపోయారు.రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజానీకం ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారు. బాబు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల జీవితాలు బాగుపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ

**గుడివాడ, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై అధికారులు, సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గద్దె పుష్పరాణి అధ్యక్షతన ఎంపిడివో వెంకటరమణ ఆధ్వర్యంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్మా నోటీసులకు అంగన్వాడీల సమాధానం




**గుడివాడ, మేజర్ న్యూస్:** అంగన్వాడీ వర్కర్స్ సమ్మె 37వ రోజుకు చేరుకుంది. ఎస్మా చట్ట నోటీ సులను అంగన్వాడి వర్క ర్స్, హెల్పర్స్ అందుకుని సమాధానంగా బుధ వారం గుడివాడ ఐసిడిఎ స్ కార్యాలయంలో ప్రత్యుత్తరంగా సమాధానం ఇచ్చారు. అనంతరం జగన న్నకు చెబుదామని నినాదాలిస్తూ కోటి సంతకాల సేకరణకు పిలుపిచ్చి, సంత కాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదుల వెంకటేశ్వరరావు, సిహెచ్ రవి పాల్గొన్నారు. గుడివాడ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు గీత వాణి, వనజ, త్రివేణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి, బివి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ ఫెస్ట్ ప్రకటించిన సామ్‌సంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, నియో క్యూఎల్ఈడీ 4కె, 8కె, ఓఎల్ఈడీ, క్యూఎ ల్ఈడీ, క్రిస్టల్ 4కె యూ హెచ్డీ టీవీలు వంటి తన ప్రీమియం, 55 అంగుళాలు, అంతకంటే ఎక్కువ పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై వినియోగదారులకు అద్భుతమైన ఆఫర్లు, ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్‌లను అందించడానికి 'ది ఫ్యూచర్ ఫెస్ట్'ని ప్రకటించింది. 'ది ఫ్యూచర్ ఫెస్ట్' అనేది ఈ గణ తంత్ర దినోత్సవం రోజున డాల్బీ అట్మాస్, న్యూరల్ ఏఐ క్వాంటం ప్రాసెసర్, ఏఐ అప్‌స్కేలింగ్‌తో సినిమాటిక్ ఆడియో విజువల్ అనుభవం యొక్క భవిష్యత్తుకు అప్‌గ్రేడ్ కావడానికి వినియోగదారులకు ఒక గొప్ప అవకాశం.

## ఏపీ ఎన్నికల ఫలితాలపై ఎఫ్-జాక్ ఎలక్షన్ కన్సల్టెన్సీ సర్వే

**విజయవాడ మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలోని ప్రధాన రాజకీయ వ్యూహ సంస్థ ఎఫ్–జాక్ ఎలక్షన్ కన్సల్టెన్సీ, డిసెంబర్ 7 నుండి జనవరి 8 వరకు తమ సంస్థ డైరెక్టర్ మహ్మద్ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో నిర్వహించిన సంచలనాత్మక సర్వేలో, రాబోయే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ దృశ్యం ఎలా వుండబోతుందో వెల్లడించింది. తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమికి 88–116 సీట్లు, వైఎస్సార్‌సీపీకి 59–87 సీట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు ఈ అధ్యయనం అంచనా వేసింది. దాదాపు 62,000 మందిని కంప్యూటర్ అసిస్టెడ్ టెలిఫోన్ ఇంటర్వ్యూ పద్ధతిలో ఇంటర్వ్యూ చేయటం ద్వారా ఈ అధ్యయనం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎగ్జిట్ పోల్ నివేదికను కూడా ఎఫ్–జాక్ ఎలక్షన్ కన్సల్టెన్సీ గతంలో విడుదల చేసింది. ఇది కాంగ్రెస్ 64–74 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది.

## జగనన్నకు చెబుదాం కింద అంగన్వాడీ సంతకాల సేకరణ



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో అంగన్వాడీల జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ పంచాయతీ ఆఫీసు వద్ద సంతకాలు చేపిస్తున్న అంగన్వాడీ యూనియన్ గ్రామ నాయకులు కె.నక్షత్రం, బి.శివనగలక్ష్మి, ఎన్. తులసి, బి.భవాని, భాగ్యలక్ష్మి, రామాదేవి పాలోన్నారు. మండలంలోని 140 అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఉండగా 14000 వేలు సంతకాలు రెండు రోజుల్లో పూర్తి చేసామని సిఐటియు మండల అధ్యక్షురాలు పిల్లి జయలక్ష్మి, గుడ్లవల్లేరు సెక్టార్ నాయకురాలు అమ్మాజీ, కౌతావరం నాయకురాలు విజయలక్ష్మి, డోకిపర్రు నాయకురాలు వెంకటేశ్వరమ్మ తెలిపారు.

## ధనుర్మాస ఉత్సవాల ముగింపు పూజల్లో ఎమ్మెల్యే నాని



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొని స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. గత 79 ఏళ్లుగా శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది జరిగిన ఉత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్సవ ముగింపు కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షుడు డొక్కు రాంబాబు, భక్తులు దారపురెడ్డి వెంకన్న, అంకెం శ్రీరామ్, అంకెం సీతారాం, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి నాయకులు పంచకర్ల వెంకట్, సయ్యద్ గఫార్, కందుల నాగ రాజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I. KADARI GOWRI (OLD NAME) W/o KADARI GANESH, RESIDENCE OF H.NO. 1-35-93, NEW VINAYAKA TEMPLE MARUTHI NAGAR, GUNTUR (AP), INDIA I HAVE CHANGED MY NAME TO **SUNAYALA GOWRI** (NEW NAME) HERE AFTER MY NAME IS KNOWN AS **SUNAYALA GOWRI** (NEW NAME).

## కౌలు సంఘం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**వత్సవాయి జనవరి 17 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కోటి సంతకాల సేకరణ చేపట్టిన రాష్ట్ర కౌలు రైతుల సంఘం నాయకులు. రాష్ట్ర వ్యాప్తంగా 36 రోజుల నుండి జరుగుతున్న అంగన్వాడీల సమ్మెను వారి సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం సమ్మె ను విరమింప చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి కోటి సంతకాల విన్నపంలో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిని ఆరు సార్లు చర్చలుగా పిలిచి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన పేరుతో అంగన్వాడీలను సమ్మె విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మె మీద ఎస్మా చట్టం ప్రయోగించిందనీ నిర్బంధాలతో ఉద్యమాన్ని అణిచివేయటం సరైన పద్ధతి కాదు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్గం చర్చించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము,అంగన్వాడీ వర్కర్ అనిత, కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షుడు కందుల జాను కోటయ్య పాల్గొన్నారు.

## దళిత, మైనార్టీల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జగన్మో హన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళిత, మైనార్టీల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని రాష్ట్ర టిడిపి మహిళా ఉపాధ్య క్షురాలు ఆషాఅన్నారు.బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్(చిన్ని) కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా మాట్లాడుతూ కంచికచర్ల సిఐ నాగేంద్ర కుమార్ పై డిజిపి కి ఫిర్యాదు చేయనున్నట్లు, సిఐ నాగేంద్ర కుమార్ 24 గంటల్లో నాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలిపారు. సి నాగేంద్ర కుమార్ పై 24 గంటల్లో చర్యలు తీసుకోపోతే, దళితులు, మైనార్టీలు డిజిపి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తాం మని,మైనార్టీ మహిళపై అతని నోటికి ఏది వస్తే అది దూషిస్తూ, వేలు చూపిస్తూ ఉన్నాడని,ఏ రాజకీయం పార్టీ నాయకులకు సపోర్ట్ చేయాల్సిన అవసరం పోలీసులకు లేదని, కంచికచర్ల సి ఐ నాగేంద్ర కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలుస్తుందని, ఇటువంటి సీఐని వెంటనే బదిలీ చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మైనారిటీ విజయవాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అన్సర్, పార్లమెంట్ కార్యదర్శి మహమ్మద్ జాహిద్, మైనారిటీ మహిళ నేతలు సయ్యద్ గౌస్య, షేక్ గౌసియా, తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి



**పెడన, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 19న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విగ్రహ ఆవిష్కరణకు నియోజకవర్గ నాలుగు మండలాల నుండి వైయస్సార్సీపీ కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు భారీగా తరలి రావాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం తన పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల నాయకులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భారీ విగ్రహావిష్కరణ ఈ నెల 19 న సాయంత్రం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామము నుండి భారీగా తరలి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి రమానాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాదు,వైసీపీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, పట్టణ కన్వీనర్ బందారు మల్లికార్జునరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా, జ్యోతి,కౌన్సిల్ సభ్యులు, నాలుగు మండలాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# గుడివాడలో టెన్షన్ టెన్షన్..



### టీడీపీ వర్సెస్ వైసీపీ..

### పోటాపోటీగా ఎన్టీఆర్ వర్ధంతి

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ, వైసీపీ లు పోటాపోటీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయడంతో కృష్ణా జిల్లా గుడివాడలో టెన్షన్ వాతావరణం నెలకొంది. జనవరి 18న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక, అధ్యక్షులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి. ఇందులో భాగంగా ప్రస్తుత టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దంపతులు ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులో ఎన్టీఆర్, బసవతారకంల విగ్రహాలను నివాళులు అర్పించి మధ్యాహ్నం గుడివాడలో నిర్వహించనున్న రా.. కదలి రా టీడీపీ భారీ బహిరంగ సభకు రానున్నారు. మరోవైపు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు భా రీ స్థాయిలో నిర్వహించబోతున్నారు. ఒకే రోజు ఇటు టీడీపీ సభ, అటు కొడాలి నాని కార్య క్రమం ఉండడంతో గుడివాడలో ఏం జరుగు తుందో? అనే టెన్షన్ వాతావరణం నెలకొంది. అలెర్ట్ అయిన పోలీసులు భారీ బందోస్తు ఏర్పాటు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. నిమ్మకూరు నుంచి చంద్రబాబు కుటుంబ సభ్యులు గుడివాడ-ముదినేపల్లి రోడ్ లోని బహిరంగ సభకు రానున్నారు. ఆ సభకు సమీపంలోనే మున్సిపల్ ఆఫీస్ దగ్గర కొడాలి నాని అన్నదాన కార్యక్రమానికి సిద్ధం అయినట్టుగా తెలుస్తోంది. దీంతో గుడివాడలో ఏం జరుగుతుందనే టెన్షన్ నెలకొంది. ఇప్పటికే కొడాలి నాని, టీడీపీ మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి పోటాపోటీగా నిర్వహించేందుకు రెండు పార్టీలు సిద్ధం కావడంతో ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ బందోస్తు నిర్వహించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.



## కస్తాల మరియమ్మ స్మారక కబడ్డీ టోర్నమెంట్

**చందర్లపాడు, జనవరి 17, మేజర్ న్యూస్:** గ్రామంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని నిర్వహించిన కీ"శే" కస్తాల మరియమ్మ స్మారక కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో ఏదైనా సాధించవచ్చని.. నేటి యువత చదువుల్లో ముందు ఉండాలని సూచించారు. చదువులతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. యువత చదువులకు ఇబ్బందిగా ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే.. తనవంతు సహకారం అందిస్తారని తెలిపారు. సంక్రాంతి సెలవులలో యువత జూదం, ఏటువంటి ఇబ్బందికర, హానికర కార్యక్రమాల్లో పాల్గొనకుండా కబడ్డీ, క్రికెట్ లాంటి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ పరీక్షలో ఉతీర్ణత పొందడం దివిసీమకే గర్వకారణం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఎస్.ఐ జాబ్‌కి ఎంపిక అయిన కైతేపల్లి సౌజన్యను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటివల ఎస్.ఐ పరీక్షలలో ఉతీర్ణత సాధించి సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగానికి ఎంపిక అయిన నాగాయలంక మండలం పెదపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ నాయకులు కైతేపల్లి ప్రభుదాసు కుమార్తె కైతేపల్లి సౌజన్య ఇటివల ఎస్.ఐ జాబ్‌కు ఎంపిక అయిన విషయం తెలుసుకుని దుసాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మోపిదేవి జడ్.పి.టి.సి మెడబలిమి మల్లిఖార్జునరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పెదపాలెం గ్రామ సర్పంచ్ దున్నా రాజేష్, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ మహిళా జిల్లా కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, నియోజకవర్గ పార్టీ అధ్యక్షురాలు బండె కనకదుర్గ, మేడికొండ విజయ్, కైతేపల్లి ప్రభుదాసుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రార్ధనా మందిరాలకు కూలర్ల పంపిణి

### రూ.7 లక్షల విలువ గల ఎయిర్ కూలర్స్ దైవ సేవకులకు అందజేత

### రూ. 50 వేలు విలువ గల నూతన దుస్తులు పంపిణీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అర్హులైన నిరుపేదలు, ప్రతిభావంతులైన విద్యార్థుల యొక్క పరిస్థితులను తెలుసుకుని అభాగ్యులందరికీ సాయం చేయడంలో ఐవీఎం ఎల్లప్పుడూ ముందుంటుందని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. బుధవారం ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ పురిటి గడ్డ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 50 ప్రార్ధనా మందిరాలకు రూ. 7 లక్షల విలువ గల ఎయిర్ కూలర్స్ ను, ఆయా ప్రార్ధనా మందిరాల దైవ సేవకులకు రూ.50వేలు విలువ జేసే నూతన వస్త్రములను పంపిణీ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి మండలంలో 10 ప్రార్ధన మందిరాలకు, ఘంటసాల మండలం లోని 5, మోపిదేవి మండలానికి 6, అవనిగడ్డ మండలం లోని 7, నాగాయలంక మండలం లోని 5, కోడూరు మండలంలోని 6 ప్రార్ధనా మందిరాలకు, పమిడిముక్కల మండలానికి 4, బాపట్ల జిల్లా భట్టిప్రోలు, పెరవలి వంటి గ్రామాల్లోని అవసరతగల ప్రార్ధనా మందిరాలకు మొత్తంగా 50 ఎయిర్ కూలర్స్‌ను దైవ సేవకులకు అందించారు. నూతన దుస్తులను దైవ సేవకులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఇండియా విలేజ్ మినిస్టర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆపన హస్తం అందిస్తూ వారి ఉన్నత చదువులకు భరోస్తా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతినెల అనేక పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా అందించే పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు 50 ప్రార్ధన మందిరాలకు, దైవ సేవకులకు రూ 7.50 లక్షలతో కూలర్లను నూతన వస్త్రాలను అందించినట్లు పేర్కొన్నారు. పేదలకు సహాయం చేయడం లో ఐవీఎం సంస్థ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, విజయ, దైవ సేవకులు పాల్గొన్నారు.

# రెట్టించిన ఉత్సాహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు - విజయ్ కుమార్



తుళ్లూరు మేజర్ న్యూస్ : వైయస్ షర్మిలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించడం పట్ల తాడికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందని నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పార్టీ కార్య క్రమాలు నిర్వహించటానికి సిద్ధంగా ఉన్నారని విజయ్ అన్నారు బుధవారం అమరావతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మునేని సురేష్ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయాలని ముందుండి నడిపిం చడంలో షర్మిల దిట్ట అని అన్నా రు నియోజకవర్గంలో పాత కాం గ్రెస్ పార్టీ నాయకులైన ఎంపీటీసీలు జడ్పిటిసిలు మరి యు మాజీ సర్పంచులతో పాటు అధికార ప్రతిపక్ష పార్టీలో ఉన్నటు వంటి ద్వితీయ శ్రేణి తృతీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ పార్టీలో షర్మిల ఆధ్వర్యంలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని విజయ్ అన్నారు ప్రత్యేక హోదా మరియు విభజన హామీలతో పాటు అమరావతి ఆంధ్రుల రాజధాని అని కాంగ్రెస్ పార్టీ దానికే కట్టుబడి ఉందని త్వరలోనే పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అమరావతి ప్రాంతానికి వచ్చి రైతు లకు సంఘీభావం తెలిపేలా ఏర్పాట్లు చేస్తున్నామని విజయ్ తెలిపారు మా రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు షర్మిల మీద అధికార పార్టీ నాయకులు మరెవరైనా సరే సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఇప్పటికే నాలుగు మండలాల్లోని నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అధ్యక్షురాలి అపాయింట్మెంట్ ఫిక్స్ అయిన వెంటనే చేరికలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అమరావతి నగర అధ్యక్షులు కొమ్మినేని సురేష్ బాబు తుళ్లూరు మండల అధ్యక్షులు బొర్రా రవిచంద్ర జిల్లా కార్యదర్శి వెలగలేటి కోటేసు తుళ్లూరు గ్రామ అధ్యక్షులు పువ్వాడ సాంబశివరావు తాడికొండ మండల అధ్యక్షులు షేక్ లియాఖత్ అలీ తుళ్లూరు మండలం మాజీ అధ్యక్షులు అడుసుమల్లి శ్రీనివాస్ మందడం పెద్దపరిమి ఉద్దండరాయునపాలెం గ్రామ అధ్యక్షులతోపాటు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సామాజిక,రాజకీయ.రుగ్మతలకువ్యతిరేకంగా కళాకారులు ఉద్యమించాలి - మండలి బుద్ధ ప్రసాద్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రుగ్మతలకు వ్యతిరేకంగా కళాకారులు తమ ఆట – పాటల ద్వారా ఉద్యమించి, ప్రజలను జాగృతులను చేసి , పరిష్కార మార్గాలను సూచించాలని మాజీ మంత్రి, ప్రముఖ భాష సాంస్కృతిక సేవకులు మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. జన చైతన్య వేదిక , సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈనెల 16వ తేదీ రాత్రి గుంటూరులోని అన్నమయ్య కళావేదిక లో నిర్వహించిన పాటకు పట్టాభిషేకం కార్యక్రమానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ స్వతంత్ర ఉద్యమంలో పాట ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఉద్యమాలకు ప్రాణం పోసేది పాట అని వివరించారు. సమాజ చైతన్య గీతాలు ప్రజలలో ఆలోచనలను రేకెత్తించి సమాజ మార్పుకు దోహద పడినాయన్నారు.1990 నుండి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి వివిధ కళా జాతాలను నిర్వహి స్తూ అక్షరాస్యత ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం లతోపాటు శాస్త్రీయ భావజాల వ్యాప్తి కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ 1990వ దశాబ్దంలో అంధ్రప్రదేశ్ లో జరిగిన అక్షరాస్యత ఉద్యమంలో షేక్ హబీబ్ మున్నీషా బేగం చదువు ప్రాధాన్యతను తెలిపే పాటలతో నిరక్షరాస్యులను చైతన్యవంతులను చేశారన్నారు. వేలాదిమంది కళాకారులకు శిక్షణ ఇచ్చి ప్రతి గ్రామంలో అక్షర కళాయాత్ర నిర్వహ ణకు తోడ్పాడిన మహనీయురాలని కొనియాడారు. అక్షరాస్యత ఉద్యమ ఫలితంగా 1991 నుండి 2001 నాటికి 17 శాతం అక్షరాస్యత పెరిగింద న్నారు. ఓటరు మేలుకో అనే నినాదంతో త్వరలో ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రస్థాయి కళాజాతను ఆంధ్రప్రదే శ్లోని 26 జిల్లాలలో నిర్వహించి ఓటింగ్ శాతం పెరుగుదలకు, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థి తులపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తామ న్నారు. పురస్కార గ్రహీత షేక్ హబీబ్ మున్నీషా బేగం కు లక్ష రూపాయలు నగదును అందించి శా లువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాటకు పట్టాభిషేకం కార్యక్రమంలో శాసనమం డలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొం డ లక్ష్మీనారాయణ, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి గని, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు పి. చంద్ర నాయక్, ఆంధ్ర ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు జగన్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు సిహెచ్. మస్తానయ్య, మానవత చైర్మన్ పావులూరి రమేష్, సినీ నటులు చిట్టినేని లక్ష్మీనారాయణలు ప్రసంగించారు. రంగం రాజేష్ నేతృత్వంలో ఎస్. జయ రావు, నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియాల పాటలు, జానపదాలు, గజల్స్ సబికులను ఆలోచింపజేశాయి.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పన



గుంటూరు, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి ఏఈల వారిగా కేంద్రాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. ఓటర్ల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజల నుండి డిశంబర్ 9,2023 నాటికి అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించామని, తుది జాబితా ఈ నెల 22 న కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సూపరింటెంట్లు సాంబశివరావు, పద్మ, డిప్యూటీ తహసిల్దార్ బి.భాస్కర్, రాజకీయ పార్టీలైన టిడిపి నుండి ఓంకార్, వైఎస్సార్సీపి నుండి డి.జాని బాష, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కర్రావు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి డి.బాలాస్వామి, సిపిఎం నుండి షేక్ ఖాసిం షాహెద్ పాల్గొన్నారు.

# జిఎంసి నూతన సిఎంఓహెచ్ గా డాక్టర్ డి.ఆషా

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థ నూతన సిఎంఓహెచ్ గా ఏలూరు జిల్లా, నూజివీడు డిప్యూటీ డిఎం%డ%హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ డి.ఆషాని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్.టి. నం.17 ని విడుదల చేసింది. బుధవారం నగర కమిషనర్ కీర్తి చేకూరిని డాక్టర్ ఆషా కమిషనర్ చాంబర్ లో కలిసి జాయినింగ్ ఆర్డర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్యం అందించడంలో ప్రజారోగ్య విభాగం మరింత భాధ్యతగా పని చేసేలా కృషి చేయాలని సూచించారు.




# అంబేద్కర్ పై జగన్ రెడ్డికి గౌరవం లేదు



తుళ్లూరు మేజర్ న్యూస్ : బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై గాని అంబేద్కర్ సామాజిక దృక్పథం పైన గాని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గౌరవం లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు పోలీస్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు పేర్కొన్నారు బుధవారం రాజధాని అమరావతిలోని అంబేద్కర్ స్మృతి వనం వద్ద అంబేద్కర్ కు నివాళులర్పించారు అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ అంబేద్కర్ మీద ఏమాత్రం గౌరవం లేని పాలకడు జగన్మోహన్ రెడ్డి అన్నారు , ఆయన రాసిన రాజ్యాంగం మీద ఆయనకు ఎటువంటి చిత్తశుద్ధి లేదని తెలిపారు ఆయన ఆశయ సాధ నకు కృషి చేసేవాడు అయితే రాజధానిలో అంబేద్కర్ పార్కు నిర్మాణం జరిగి ఉండేదని ఎంతో సుందరంగా తీర్చిదిద్ధిఆదర్శంగా నిలవటమే కాకుండా ఆం ధ్రప్రదేశ్కు తలమానికంగా నిలిచేదని అన్నారు బిఆర్ అంబేద్కర్ అమరా వతిలోని ఉన్న స్మృతి వనంను బ్రహ్మాండంగా అభివృద్ధి చేయవచ్చు, అలాకా కుండా విజయవాడలో పెట్టిన ఖర్చు కన్నా అతి క్కువగా అభివృద్ధి చేయవచ్చు. కానీ అదేమీ చేయకుండా ఒక రకమైనటువంటి కక్ష పూరిత ధోరణి తో ముఖ్యమంత్రి వ్యవహరించారని విమర్శించారు విజయవాడ నగరంలో ఉన్న ఒక వర్గం మీద ఉన్నకక్ష తీర్చుకోవటానికి, సాధింపు రాజకీయాలు వేధింపు రాజకీయాలు అణిచివేసేటటువంటి రాజకీయాలు చేయటానికి మాత్రమే ఈ ముఖ్యమంత్రి పనికి వస్తాడని విమర్శించారు ఒక కులం పైన కక్షపూరితమై నటువంటి విధానంతో ఎంతో విలువైనటువంటి విజయవాడ నగర నడిబొడ్డున ఉన్న ప్రాంతాన్ని ఎంచుకొని అంబేద్కర్ కు అవమానం చేశారని అన్నారు అన్ని వర్గాలను సమానంగా చూడటమే అంబేద్కర్ ఆశయమని అన్నారు ఎంతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో అత్యంత సుందరమైనటువంటి పార్కుని విగ్రహాలను పెట్టి అభివృద్ధి చేయాల్సిన అమరావతి ప్రాంతాన్ని నిర్వీర్యం చేయటం దుర్మార్గమైనదని అన్నారు ఈ కార్యక్రమంలో అమరావతి దళిత జేఏసీ నేత పులి చిన్న మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు రైతులు రైతు కూలీలు పాల్గొన్నారు.

# అన్ని వ్యవస్థల్ని మేనేజ్ చేయడం ద్వారా దేశంలో రాక్షస పాలన చేస్తున్న బిజెపి



పొన్నూరు మేజర్ న్యూస్ : దేశంలో అన్ని వ్యవస్థల్ని మేనేజ్ చేయడం ద్వారా రాక్షసపాలను నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దుయ్యబట్టారు. స్థానిక ఏపీటీఎఫ్ నాయకులు ఎం ఎం ఖుద్దూస్ ఇంటికి బుధవారం విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జతకట్టి రాక్షస పాలనను కొనసాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో మోడీకి అనుకూలంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు .అధికారం కోసం బిజెపి నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎల్ కె అద్వానీని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన చెల్లెలు షర్మిలను బలి పశువులను చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపితో జతకట్టి రాష్ట్రంలో టిడిపి తో రాజకీయం చేసే పవన్ కళ్యాణ్ నిలకడ లేని వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు భయంతో రాజకీయాలు చేస్తున్నారని భయాన్ని వీడి లౌకిక పార్టీలైన సిపిఐ ,సిపిఎం భావ సారూప్యత కల పార్టీలతో తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. పలువురు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన పలువురు మిత్రుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పొన్నూరు మండల అధ్యక్షులు ఎం ఎం ఖుద్దూస్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, పిపిఎన్ కళాశాల అధ్యాపకులు చిత్తరంజన్, శివాజీ , హర్ష, రోటరీ క్లబ్ సీనియర్ నాయకులు పాములపాటి రవీంద్రనాథ్ ,ఎంఎం జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు



లాలుపురం (గుంటూరు) మేజర్ న్యూస్: గుంటూరు మండలం లాలుపురం గ్రామంలోని శ్రీవెంకటేశ్వర మందిరంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. చిన్నారుల కోలాట ప్రదర్శన అలరించింది. అలాగే చిన్నారుల డ్యాన్స్ ప్రదర్శనలు ప్రేక్షకులను కనువిందు చేశాయి. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు త్రినాథ్, కమిటీ పెద్దలు పర్యవేక్షించారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన సిపిఐ నాయకులు



పొన్నూరు మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బంధువులను కలిసేందుకు పొన్నూరు ప్రాంతానికి విచ్చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు ను స్థానిక సిపిఐ ఏఐటియుసి నాయకులు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎం ఎం ఖుద్దూస్ ఇంట్లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను వారు పూలమాలలు దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మోడీ పాలనలో దేశంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. స్థానికంగా సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ , ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆర్ ఏ టి సురేష్, పరశురామయ్య గోగినేని తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్య



వట్టిచెరుకూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని కారంపూడిపాడు గ్రామానికి చెందిన తోటకూర చంద్రయ్య (55) అప్పుల బాధ తాళ్లలేక గడ్డి మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కౌలుకు వేసిన 11 ఎకరాల పొలంలో 6 ఎకరాల పంట కోసిన తర్వాత నీటి పాలు అవ్వటం వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. మిగిలిన ఐదు ఎకరాలు కోతకు కూడా పనికి రాకుండా మట్టి పాలైపోయింది. గత 7 సంవతరాలుగా తన కుమారుడితో కలసి 10 ఎకరాలు పైగా కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. నాలుగు సంవత్సరాలుగా పంట నష్టం కావడంతో అప్పులపాలైన చంద్రయ్య మనస్థాపానికి గురై బుధవారం తెల్లవారుజామున ఒంటిగంటకు గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మృతి చెందాడు. మృతునికి ఒక కుమార్తె మరియు ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వట్టిచెరుకూరు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ ధ్యేయం - శివనాగ మనోహర్ నాయుడు



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆరోగ్యాంధ్ర సాధనే ద్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సి.యం జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయడు అన్నారు. బుధవారం గుంటూరు నగరంలోని ఆర్.అగ్రహారం వద్ద ఏర్పాటు చేసిన "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపును మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి పేద ప్రజల వృద్ధికి,సంక్షేమానికి కూడా కృషి చేస్తున్నారని, ముఖ్యంగా విద్య మరి యు వైద్య రంగాలలో విప్లవాత్మకైన మార్పులను తెచ్చి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అం దరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో, ఆరోగ్యా ంధ్ర సాధనే లక్ష్యంగా "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపులను చేపట్టి, నిపుణులైన వైద్యులతో ఈ మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయడం జరుగిం దన్నారు. ఇందులో భాగంగా నగరంలోని 29 వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల వద్ద క్యాంప్ లు జరుగుతున్నాయని తెలియచేశారు. వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైతే అందుబాటులోని హాస్పిటల్ ల్లో చేర్పించి మెరుగైన చికిత్స అందిస్తారని, ఆరోగ్య శ్రీ ద్వారా కూడా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసి పూర్తిగా నాయామయ్యేవరకు తోడుగా ఉండుట జరుగుతుందని తెలిపారు. సదరు కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు అందరికీ ఆహ్వానం పలికి బౌద్ధ సాంప్రదాయాల్లో ప్రారంభించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ విజ్ఞాన వేత ప్రపంచ విమోచకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహా ఆవిష్కరణ ప్రజాస్వామ్య పద్ధతిలో అందరిని భాగస్వాములు చేయాలని అదేవిధంగా అంబేద్కర్ విగ్రహా సాధనకై కృషి చేసిన ప్రముఖుల, పోరాటాలు సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రత్యేకంగా సత్కరించాలని ఐడియా, ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు సామాజికవేత డాక్టర్ గొళ్ళమూడి రాజా సుందరం బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం గుంటూరు అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను 2017 సంవత్సరం నుంచి కొండపైన అంబేద్కర్ బొమ్మ పెట్టాలని తాను రాసిన ఎస్సీ ఎస్టీ చట్టానికి సంబంధించిన పుస్తకంలో అట్టపై కొండమీద అంబేద్కర్ ఉన్నట్లు పుస్తకాన్ని కూడా ముద్రించినట్లు దాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఆ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు, అప్పటినుంచి కొండ పైన అంబేద్కర్ బొమ్మ కొండ వద్ద దళిత యూనివర్సిటీ అంతర్జాతీయ ప్రమాణాలతో అనే వ్యవహారం పైన నిరంతర పోరాటం జరిపినట్లు ఆ పోరాటాల్లో భాగంగా 2014 అక్టోబర్ 29వ తారీఖున కలెక్టరేట్ ముట్టడిని జరిపినట్లు, డిమాండ్లపై వింత పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందించినట్లు, 2015 వ సంవత్సరం మార్చి 5వ తారీఖున కలెక్టరేట్ ను ముట్టడించిన సమయంలో అన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి నివేదిస్తానని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం గురించి అలాగనే దళిత యూనివర్సిటీ గురించి గట్టిగా కృషి చేస్తానని కలెక్టర్ కాంతిలాల్ దండే హామీ ఇచ్చారు అని అన్నారు. 2014 సంవత్సరం డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాద్ సచివాల యంలో ఎల్ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇవ్వగా వెంటనే రాష్ట్ర జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కి రెండు లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాల యం పంపడం జరిగిందని, ఆ మేరకు జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే 100 ఎకరాల స్థలాన్ని చూడాల్సిందిగా ఆర్డీవో గుంటూరు ఆర్డిఓ కి లేఖ రాసినట్లు తదుపరి గుంటూరు ఆర్డీవో ప్రతిపాడు గుంటూరు తాసిల్దారులకు లేఖలు రాసినట్లు, మరల గుంటూరు జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి భూమిని మేము అందిస్తామని సమ్మతి తెలియజేస్తూ అందుకోసం దరఖాస్తు చేయవలసిందిగా సాంఘిక సంక్షేమ శాఖను కోరుతూ రెండు పేజీలు లేఖను రాశారు. కాంతిలాల్ దండే వ్రాసిన లేఖలను రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం రాసిన లేఖలను విలేకరులకు డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు చూపారు. తదనంతరం మార్చి 29వ తారీఖున రాష్ట్ర అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్వా నాయకుడు రాజు చంద్రబాబు తెలిపిన కోరిన సమస్యలన్నిటినీ అంగీకరిస్తూ 125 అడుగులు అంబేద్కర్ విగ్రహం గురించి అసెంబ్లీలో ప్రకటన చేసి విగ్రహ నిర్మాణానికి స్మృతి వనానికి 210 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, జీవో నెంబర్ 38 ని విడుదల చేసినట్లు డాక్టర్ రాజసుందర్ బాబు తెలిపారు. చంద్రబాబు నాయుడు 2017 సంవత్సరం ఏప్రిల్ 14వ తారీఖున అమరావతి రాజధాని లోని శాఖమూరి గ్రామ వద్ద శంకుస్థాపన చేసి 125 అడుగుల విగ్రహం కోసం తదనంతరం కొన్ని కారణాలు చేత దాన్ని నిర్మాణాన్ని చేయలేక పోయారు. అయితే నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 20 20వ సంవత్సరం అక్టోబర్ 8వ తారీఖున విజయవాడ లోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసి, ఈనెల 19వ తారీఖున జాతికి అంకితం చేయబోతున్న సందర్భంలో డాక్టర్ గొళ్ళముడి రాజ సుందర్ బాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా డాక్టర్ గొల్లమూడి రాజా సుందర బాబు కొన్ని సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేస్తూ ప్రజల సొమ్ముతో ప్రధానంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో తయారైన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, ప్రజలందరి సమక్షంలో ఆవిష్కరణ జరగటం సమంజసమని, దానికి గాను రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు అన్ని దళిత గిరిజన బహుజన సంఘాలన్నిటిని కార్యక్రమానికి ఆహ్వానించి, బౌద్ధ సాంప్రదాయాలతో విగ్రహా ఆవిష్కరణ జరగాలని డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు ప్రభుత్వానికి సూచించారు పేదలైన అంబేద్కర్ వాదులు అంబేద్కర్ మహిళలు అంబేద్కర్ యువత ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చేందుకోసం ప్రభుత్వ బస్సులను రైళ్లను ఏర్పాటు చేయాలని డాక్టర్ రాజా సుందర్ బాబు సూచించారు. విగ్రహ నిర్మాణం 125అడుగుల ఆలోచన కాదని, అది అంబేద్కర్ వాదులైన ఇద్వా సంఘం తలపెట్టి పోరాటం గా ఏర్పడ్డ కార్యక్రమం అని విగ్రహం నిర్మాణం కోసం పోరాడిన సంఘాలు సంఘాల నాయకులకు రాష్ట్ర ప్రభుత్వ సత్కరించాలని వారి సేవలను గుర్తించాలని డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఇద్వా సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు బేతపూడి భారతి మాట్లాడుతూ నేటి ఆంధ్రప్రదేశ్ లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఇద్వా సంఘం చేసిన, నిరంతర పోరాటం వల్ల ఏర్పడిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో దళిత యూనివర్సిటీ ఏర్పాటు కూడా ఇద్వా ఐడియా సంఘాలే కృషి పోరాటం చేస్తాయని ఆమె తెలిపారు, దళిత యూనివర్సిటీ ఏర్పాటుకు చేసే కృషి లేక పోరాటానికి అంబేద్కర్ వాదులు అందరూ కూడా మద్దతు తెలపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు, కూరపాటి అజయ్, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ జడ రవీంద్ర తోపాటు ఇద్వా నాయకులు పలువురు పాల్గొన్నారు

## సూర్యదేవర నాగేశ్వరరావు జ్ఞాపకార్థం మార్చురీ బాక్స్ విరాళం

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామానికి చెందిన సూర్యదేవర నాగేశ్వరరావు జ్ఞాపకార్థం మార్చి రీ బాక్స్ ను బుధవారం అందజేశారు. సూర్యదేవర నాగేశ్వరరావు జ్ఞాపకార్థం చిత్రపటానికి పూలమాల.లు వేసి నివాళులర్పించిన తదనంతరం గుంటూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా గ్రామంలోని టెంట్ హౌస్ యజమానికి మార్చురీ బాక్స్ ను అందజేశారు . గ్రామ ప్రజలకుఅవసరమైన రీతిలో ఉచితంగా ఈ బాక్స్ ను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు సంఘం నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు ,ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు, కే.సంనెని వాసు బాబు, ఇజ్జ గాని శంకర్ ,వాకా బాబు ,భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : దళితులపై దాడుల అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన జాతీయ ఎస్. సి కమిషన్ చైర్మన్ అరుణ్ హల్దర్ ను మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ. అరుణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం తో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ పలు సమస్యల పై వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చూడాలని రూల్ అఫ్ రిజర్వేషన్ సక్రమంగా అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రమోషన్ లో రిజర్వేషన్ లు కల్పించాలని దళితులు పై దాడి చేసిన వారి పైన పెండింగ్ కేసులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా దళితులు పై జరుగుతున్న దాడుల కేసుల విషయంలో ఎస్సీ ఎస్టీ చట్టం సక్రమంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎస్సీ ఎస్టీ నేషనల్ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో ఆర్. పి. ఐ జాతీయ కార్యదర్శి పేరం. నాగేశ్వరావు రాష్ట్ర నాయకులుడాక్టర్ షేక్. సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారులకు పేదలకు మధ్య జరిగే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం మొట్టమొదటిది

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ లో ఈఏడాది జరిగే ఎన్నికల సంగ్రామంలో రాష్ట్ర రాజధాని అమరావతిలోని మంగళగిరి నియోజకవర్గం పెత్తందారులకు పేదలకు మధ్య జరిగే మొట్టమొదటి నియోజకవర్గం అని దుగ్గిరాల మండల వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు .. మండల పరిధిలోని గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి. పెట్టి పై స్థాయి కి తీసుకుని వెళ్లి ప్రణాళిక ప్రకారం పరిష్కరించడం జరుగుతుంద.నీ. వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ సమావేశం మందిరంలో బుధవారం వైఎస్ఆర్సిపి మండల గ్రామ నాయకుల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు ఇన్చార్జి గంజి చిరంజీవి హాజరై మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించే దిశగా ప్రణాళికతో సమా



వేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మండలంలోని అందరి నాయకులతో కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మండలంలోని 18 గ్రామాల్లో పర్యటించి ఒక ప్రణాళికను సిద్ధం చేసి , గ్రామస్థాయి సమస్యలను పై స్థాయి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేస్తామన్నారు .ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని 4 04 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టి ఈనెల 19న విజయ వాడలో ఆవిష్కరణ చేయడం జరుగుతుంద ని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తరలిరావాలని కోరారు. మంగళగిరి నియోజకవర్గమునకు ఒక బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమిస్తే, బీసీలని చెప్పుకునే తెలుగు దేశం పార్టీ ఏ విధంగా అభ్యర్థినిగా ప్రకటిస్తారో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని. గంజి చిరంజీవి అన్నారు. నియోజకవర్గం లో ఉన్న అన్ని వర్గాల. కు సముచితమైన న్యాయం చేసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు .ఈ సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ కె. బాజీ, మండలంలోని. ప్రజా ప్రతినిధులు అభిమా నులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాను గంజాయి హబ్ గా మార్చిన ఘనత జగన్‌దే - పంచుమర్తి అనురాధ



మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువతను ప్రోత్సహించడానికి టోర్నమెంట్స్, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుంటే సీఎం జగన్ ఆంధ్రాను గంజాయి హబ్‌గా మార్చేశారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలను తిలకించి గెలుపొందిన విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నారా లోకేష్ ప్రతి యేటా ఎంతో ఖర్చుతో కూడిన పోటీలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. టీడీపీ హయాంలో శాప్, ఒలింపిక్ సంఘం, క్రీడా సంఘాలు కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి బాటలు వేశాయన్నారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులను తయారుచేసి, రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేశారని అన్నారు. మంగళగిరిలో 24 ఎకరాల్లో 35,000 సీటింగ్ సామర్థ్యంతో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టి 90% పనులు పూర్తి చేశారని చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహంతో కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీ చంద్, కోనేరు హంపి, పీవీ సింధు వంటి వారు తమ ప్రతిభతో ఆంధ్రప్రదేశ్ పేరును విశ్వవ్యాప్తం చేశారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పాలనలో యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) రకరకాల రాజకీయాలకు నిలయంగా మారిందని చెప్పారు. జగన్ రెడ్డి క్రీడారంగాన్ని నిర్వీర్యం చేసి కేవలం ఓట్ల కోసం ఆడుదాం ఆంధ్రపేరుతో ఆడుతున్న డ్రామాను యువత గమనిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా జగన్ పాలనలో గంజాయి దందా మూడు మొక్కలు.. ఆరు ప్యాకెట్లు..అన్నట్లుగా సాగుతోందని విమర్శించారు. గంజాయి అక్రమ రవాణాలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో నివేదిక చెబుతుందన్నారు. ఇందుకు వైసీపీ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. క్యాసినోలకు కొడాలి నాని, పేకాట క్లబ్ లకు గుమ్మనూరు జయరాం, బెట్టింగులకు అనిల్ కుమార్ యాదవ్ పెట్టింది పేరు అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు సీఎంగా రావాలన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రజలకు సుస్థిర పాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, ఆరిఫ్, కొత్తపేట హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదవ రోజు మ్యాచ్ ల వివరాలు

తొమ్మిదవ రోజు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో శృంగారపురం వారియర్స్ వర్సెస్ వల్లభనేని వెంకటరావు యూత్ ల మధ్య జరిగిన మ్యాచ్ లో వల్లభనేని వెంకటరావు యూత్ విజయం సాధించింది. స్టార్ యూత్ (నవులూరు) వర్సెస్ వడ్డేశ్వరం లెవెన్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో వడ్డేశ్వరం లెవెన్ వారియర్స్ జట్టు గెలుపొందింది. ఈ సిరీస్ లో ప్రస్తుతానికి వడ్డేశ్వరం లెవన్ వారియర్స్ జట్టు 110 పరుగులతో అత్యధిక స్కోర్ చేసింది. లోకల్ లెవన్ వర్సెస్ బకాసుర మధ్య జరిగిన మ్యాచ్ లో లోకల్ లెవన్ జట్టు, కురగల్లు స్కై వర్సెస్ డాడీ ఎఫ్ సి (జే.ఎస్.ఆర్) మధ్య జరిగిన మ్యాచ్ లో డాడీ ఎఫ్ సి (జే.ఎస్.ఆర్) జట్టు, మిరాకిల్(నవులూరు) వర్సెస్ సూపర్ కింగ్స్ (మంగళగిరి) మధ్య జరిగిన మ్యాచ్ లో సూపర్ కింగ్స్ జట్టు, సీకే వారియర్స్ వర్సెస్ క్రిక్ స్టార్స్ (కురగల్లు) మధ్య జరిగిన మ్యాచ్ లో సీకే వారియర్స్ జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

# వైభవంగా నాటకోత్సవాలు ప్రారంభం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం ప్రాంగణం అన్నమయ్య కళావేదిక పై కె.ఆర్.కె. ఈవెంట్స్ ఆధ్వర్యంలో యన్.టి.ఆర్. కళాపరిషత్ నిర్వహణలో 19వ నాటకోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఆలయ కమిటి సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు, పి. ప్రభాకర రావు, కళాసౌద అధ్యక్షులు బి. అశోక్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టి.జి.వి. కళాక్షేత్రం, కర్నూలు వారిచే పల్లేటి కులశేఖర్ రచనకు పత్తి ఓబులయ్య దర్శకత్వం వహించిన శ్రీకృష్ణ కమలపాలిక పద్యనాటక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో ఇ. శ్రీనివాసరెడ్డి, ఆర్. శ్యామ్యూల్, యల్.కె. లక్ష్మీకాంతరావు, కె. బాలవెంకటేశ్వర్లు, పి. రాజారత్నం, పి. రాముడు, సురభి ప్రభావతి, సింగారి దేవసేన లు నటించారు. బి. బలరాముడు సంగీతం సమకూర్చారు. కార్యక్రమాన్ని సంస్థ నిర్వహకులు రామకృష్ణ ప్రసాద్ కాట్రగడ్డ పర్యవేక్షించారు.

# సూర్యదేవర నాగేశ్వరరావు జ్ఞాపకార్థం మార్చురీ బాక్స్ విరాళం



దుగ్గిరాల,మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామానికి చెందిన సూర్యదేవర నాగేశ్వరరావు జ్ఞాపకార్థం మార్చి రీ బాక్స్ ను బుధవారం అందజేశారు. సూర్యదేవర నాగేశ్వరరావు జ్ఞాపకార్థం చిత్రపటానికి పూలమాల.లు వేసి నివాళులర్పించిన తదనంతరం గుంటూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా గ్రామంలోని టెంట్ హౌస్ యజమానికి మార్చురీ బాక్స్ ను అందజేశారు . గ్రామ ప్రజల కుఅవసరమైన రీతిలో ఉచితంగా ఈ బాక్స్ ను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు సంఘం నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు ,ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు, కే.సంనెని వాసు బాబు, ఇజ్జ గాని శంకర్ ,వాకా బాబు ,భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: మంగళవారం అర్ధరాత్రి నందివెలుగు గ్రామం వద్ద బస్సు-ఆటో డీ కొన్న రోడ్డు ప్రమాదంలో రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన వృద్ధురాలు గుంటూరు వెంకాయమ్మ,(68)గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందగా ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. దీనిపై తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.

## లోకేష్ తోనే మంగళగిరి అభివృద్ధి సాధ్యమంటున్న నేతలు



మంగళగిరి మేజర్ న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంగళగిరి నియోజకవర్గానికి వైసిపి నేతలు టిడిపి వైపు ఆకర్షితులవుతున్నారు. మంగళగిరి సమగ్రాభివృద్ధి యువనేత లోకేష్ ద్వారా మాత్రమే సాధ్యమని నమ్ముతున్న వైసిపి నేతలు టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన 50 వైసిపి కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరాయి. ఉండవల్లికి చెందిన వైసిపి ముఖ్యనేతలు డాకారపు అప్పారావు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, బిసి నేతలు వంగా సత్యనారాయణ, అట్ల శ్రీనివాసరావు నేతృత్వంలో మరో 10 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరందరికీ యువనేత లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నారా లోకేష్ రూపొందించిన ప్రణాళికలు బాగున్నాయని, ఆయన ద్వారా నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికల్లో లోకేష్ విజయానికి కృషిచేస్తామని చెప్పారు. యువనేత లోకేష్ మాట్లాడతూ... నాయకులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయబోనని తెలిపారు. నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రముఖులు తమకు మద్దతుగా నిలబడటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు అమరా సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లామ్ నరేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దొప్పలపూడి జ్యోతి బస్సు, గాదె వినయ్, వల్లభాపురం శంకర్, వంగా నరేంద్ర, సనక బుజ్జి, కూనపరెడ్డి రమేష్, పద్యాల కమలనాబుడు, బొబ్బా రవితేజ, సిగిరిసెట్టి లీలా కృష్ణా, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమానవుడు అంబేద్కర్...ఆదర్శవంతమైన పాలన జగనన్న సొంతం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అంబేద్కర్ అంటే ఒక ప్రాంతానికో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిమితమైన వ్యక్తి కాదని, విశ్వమానవుడు అంబేద్కర్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. కొరిటెపాడు రోడ్డు చంద్రమౌళినగర్‌లోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 19న విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయంతం చేసుకునే నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విజయవాడలో జగనన్న ప్రభుత్వం నిర్మించింది కేవలం ఒక విగ్రహాన్ని కాదని.. బడుగు, బలహీనవర్గాల కలలను సాకారం చేసే ఒక గొప్ప కట్టడాన్ని అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతివనం ఒక విప్లవమై నిలుస్తుందని తెలిపారు. అంబేద్కర్ ప్రతిపాదించిన సిద్ధాంతం విశ్వమానవాళికి ఉపయోగపడే దేనని చెప్పారు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న అణగారిన జాతులకు ఆశాదీపం అంబేద్కర్ అని కొని యాడారు.. అలాంటి గొప్ప వ్యక్తికి జగనన్న దేశంలోనే కనివిని ఎరు గని నివాళి అర్పిస్తున్నారని, ఆయన స్ఫూర్తి కొనసాగేలా అద్భుత కార్యక్రమానికి నడుం బిగించారని తెలిపారు. ఈ కార్య క్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా వెల్లువలా తరలివెళ్లి విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కొన సాగింపే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు నడు స్తోందని తెలిపారు. 19న జరిగే కార్యక్రమానికి కార్యకర్తలందరితో తాము కలిసి వస్తామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాల రాజనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడు తూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న ముఖ్య మంత్రి కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలకు పూర్తి మేలు చేకూరేలా కొత్త కొత్త విధానాలు, పథకాలు అమలు చేస్తూ అంబేద్కర్ కు నిజమైన వారసుడు జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అనేలా చేశారని కొనియాడారు. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆచరణ ఎప్పుడూ మన కళ్లలో మెదులుతూ ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీగా తరలివెళ్లి విజయవంతం చేద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్ చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, డివిజన్ల వారీ పార్టీ కమిటీల మెంబర్లు పాల్గొన్నారు.

## బీసీ సంకల్ప సభ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

మంగళగిరి, మేజర్ న్యూస్: బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో మంగళగిరి బైపాస్ రోడ్డులో గురువారం జరుగనున్న బీసీ సంకల్ప సభ విజయవంతం కావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కో అర్డినేటర్ స్వాతి గౌడ్ అధ్వర్యంలో బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరిలో బీసీలకు రాజ్యాధికారం రావాలని ఆకాంక్షిస్తూ బైపాస్ రోడ్డులో గల కనకదుర్గమ్మ వారికి పట్టు వస్త్రములు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షురాలు జి జయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ శాంతి వరలక్ష్మి సీతాకోటేశ్వరమ్మ తదితరులు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది



# ప్రతిభావంతులకు అండగా ఉంటాం

**ఏపీ యువత క్రీడల్లో రాణించేలా చర్యలు**

**త్రోబాల్ క్రీడాకారిణి చల్లా కల్పనను అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**కల్పనకు ఆర్థిక సాయం అందజేత**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు జేకేసీ కళాశాల విద్యార్థిని, పేదింట క్రీడా కుసుమం చల్లా కల్పనను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. జాతీయస్థాయిలో సత్తా చాటి సౌత్‌వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరపున ఎంపికైన చల్లా కల్పనకు బుధవారం మంత్రి విడదల రజిని ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయస్థాయి టోర్నమెంట్లలో కల్పన రాష్ట్రం తరపున త్రోబాల్ పోటీల్లో సత్తా చాటిందని చెప్పారు. రాష్ట్రానికి ఎన్నో విజయాలు అందించిన కల్పన జాతీయజట్టుకు ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటే అవకాశాన్ని పొందిందని తెలిపారు. వచ్చే నెలలో దుబాయ్ లో జరిగే సౌత్‌వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు కల్పన ఎంపికవడం రాష్ట్రానికి గర్వ కారణమని తెలిపారు. అంతర్జాతీయ వేదికకు వెళ్లి ఆడాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, అందుకే తమవంతుగా ఆర్థిక సాయం అందించామని వెల్లడించారు. పేద కుటుంబం అయినా సరే విద్యార్థి కల్పన ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తున్నారని, ఇది అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులందరికీ అంగా ఉంటోందని చెప్పారు. ఎంతో మంది మన రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని, ఇది మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను వెలికితీసేందుకే, తమ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర లాంటి అతి పెద్ద కార్యక్రమాన్ని రాష్ట్ర చరిత్రలో తొలిసారి నిర్వహించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొస్తామని చెప్పారు.

# సౌమ్య మీద వీడియోల ప్రదర్శించడం సబబు కాదు



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** నందిగామ పట్టణంలోని, కొంతమంది ముస్లిం మైనార్టీ నాయకులుగా చెప్పుకుంటూ తిరుగుతున్న, షేక్ కరీముల్లా (ఎలియాస్ దుబాయ్ కరిముల్లా ) షేక్ యాకూబ్ అలీ( ఏలియాస్ కట్టప్ప ) వీళ్లు, మొన్న జరిగిన ఆరో వార్డు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నా కార్యక్రమంలో బహిరంగంగా నందిగామ నియోజకవర్గ, మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ తంగిరాల సౌమ్య ని కొన్ని మీమ్స్ తో స్క్రీన్ పైన ప్రదర్శించి అవమానించి, ముస్లిం మత సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి, మేము ఇక్కడ ముస్లింలు మేమే ముస్లిం పెద్దలం అని, ముస్లిం చైతన్య వేదిక అని పేరు పెట్టుకుని, ఎన్నో అరాచక కార్యక్రమాలు చేస్తున్న దుబాయ్ కరిముల్లాని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని లాయర్ కరీముల్లా తెలియజేశారు. 2021 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, తన వారిని కాదని, తనని నమ్ముకున్న, తన పేరు చెప్పుకొని మార్కెట్లో తిరుగుతూ, తన ఆత్మ బంధువుగా చెప్పుకుంటూ, కౌన్సిలర్ గా (యాఖుబ్ వలి కట్టప్పకు )పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన లాయర్ కరిముల్లా, తన అనుచర వర్గం ఎంతమంది చెప్పినా వినకుండా తనకు, నందిగామ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, పోటీ చేయించి, గెలిపించినందుకు, యాకూబ్ వలి, (కట్టప్ప ) బాహుబలిలో కట్టప్ప వెన్ను పోటు పొడిచినట్టు కంటికి కనపడే విధంగా, లాయర్ కరీముల్లా ని కాదని, తెలుగుదేశం పార్టీని కాదని, 2023 అక్టోబర్ నెలలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని, సిగ్గు ఎగ్గు మానం లేకుండా, పార్టీకి రాజీనామా చేయకుండా, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయకుండా, నా సొంత బలంతో గెలిచానని చెప్పుకుంటూ, అధికార పార్టీ అండదండలతో, అహంకార ధోరణితో, మైనార్టీ ముసుగులో ఎన్నో అరాచకాలు చేస్తున్నాడు అని లాయర్ కరిముల్లా తెలియజేశారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తున్న వీళ్ళిద్దరికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో పాల్గొన్నారు.



## దివిసీమ వ్యాప్తంగా రైతుల కష్టాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ వ్యాప్తంగా రైతులు పడరాని కష్టాలు పడుతూ ఎన్నడూ లేని విధంగా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రైతాంగం 2 వ పంటగా అపరాలు సాగు చేయడంతో అపరాలను తడుపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడటం పంట కాలువల ద్వారా సాగు నీరు పూర్తి స్థాయిలో రాకపోవడంతో చమురు యంత్రాల ద్వారా ప్రధాన పంట కాలువలోని సాగు నీటిని లిఫ్ట్ ద్వారా పంట పొలాలు తడుపుకునేందుకు రైతులు అహర్నిసలు కష్టపడుతున్నారు. మండల పరిధిలోని మోదుమూడి వంతెన వద్ద ఒకే ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా 20 ఆయిల్ ఇంజన్‌లను ఏర్పాటు చేసి మురుగు కాలువలు నింపుకుని అక్కడ నుండి మరో చమురు యంత్రాల ద్వారా అపరాలు సాగు చేసిన పంట పొలాలను తడుపుకుంటున్నారు. మరో పక్క అవనిగడ్డ– కోడూరు ప్రధాన రహదారిపై ఆయిల్ ఇంజన్‌లను ఏర్పాటు చేసి రహదారిపైగా మురుగు కాలువలోనికి మళ్ళించి మురుగు కాలువలోని నీటిని పంట పొలాల్లోనికి మళ్ళించుకుంటున్నారు. ప్రధాన రహదారిపైకి రైతులు నీటిని విడుదల చేయడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి, పగలు రైతులు పడే కష్టం కన్నా వాహనదారుల కష్టం ఏమంత పెద్ద సమస్య కాదని వాహనదారులే ఆ ప్రాంతంలో దిగి వాహనాలను నడిపించుకుంటూ వెలుతున్నారు.



## 'రా కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేయండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి చేస్తున్న దుశ్చర్యలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18 వ తేది గురువారం గుడివాడలో నిర్వహించనున్న రా... కదలిరా బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని తనుకు మాజీ ఎం.ఎల్.ఎ ఆరుమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నివాసానికి విచ్చేసిన రాధాకృష్ణ మిడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాలుగున్న ఏళ్ళ పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులే అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత తాడేపల్లి ప్యాలెస్‌కు మాత్రమే పరిమితమై రాష్ట్ర ప్రయోజనాలను పనంగా పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశాడని అన్నారు. పెరిగిన ధరలతో వైసిపి చేస్తున్న పనులతో రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అటువంటి బాధితుల ప్రయోజనాలు కాపాడే విధంగా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రంలో వైసిపి రహిత పాలన తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారన్నారు. వైసిపి బాధిత వర్గాలన్నింటిని ఏకం చేసి తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోనికి వస్తే ఎటువంటి న్యాయం జరుగుతుందో తెలిపే విధంగా వైసిపి చేస్తున్న దుశ్చర్యలను ప్రజలందరికి తెలియచేసేందుకు మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో ఈ నెల 18 వ తేది గురువారం రా.... కదలిరా....... బహిరంగ సభను నిర్వహించదలిచారని ఈ సభకు ప్రజలందరూ భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు పంతాని మురళీధర్‌రావులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్డుల అందజేత



**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు వార్డుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ, పెద్దలతో కలిసి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఆరోగ్య సురక్ష ఫేజ్– 2 కింద వైద్య శిబిరాలు నిర్వహించి, కార్డులను అందజేసినట్లు చెప్పారు. అనంతరం నాగవరప్పాడులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సామాజిక సమతా సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండలి హనుమంతరావు, వార్డు పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి శ్యామ్ కిషోర్ నాయుడు సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చర్చి నిర్మాణానికి శ్యామ్ కిషోర్ విరాళం అందించి శ్యామ్ కిషోర్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కోడూరు మండల పరిధిలోని హంసలదీవి గ్రామంలో గల సియోనో ప్రార్ధన మందిరం నిర్మాణం నిమిత్తం శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్యామ్ కిషోర్ నాయుడు చర్చి పాస్టర్ మోషేకి 7 వేల రూపాయల నగదును అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాది దామెర్ల నాగరాజు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా దివిసీమలో కుల, మత, పార్టీలకు అతీతంగా శ్యామ్ కిషోర్ నాయుడు సేవలు అందిస్తున్నారని శ్యామ్ కిషోర్ నాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నం దానియేలు, పుట్టి కృష్ణుడు, సోసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 104 ద్వారా వైద్య సేవలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 104 వాహనం ద్వారా వైద్య సేవలను అందిస్తున్నారు. పులిగడ్డ ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం 104 వాహనం ద్వారా 100 మంది పైగా రోజులను పరిక్షించి ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలను నిర్వహించి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూ నెల రోజులకు సరిపడ మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నగదు తరలిస్తే సీజ్ చేస్తాం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఏ విధమైన ఆధారాలు లేకుండా అక్రమంగా నగదు, మద్యం వంటివి సరఫరా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ మురళీధర్ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు ప్రారంభించారు. తనిఖీలలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పులిగడ్డ చౌరస్తా వద్ద ఎ.ఎస్.ఐ పోతన ప్రసాద్ ఆద్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు.

## 22న అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 22 వ తేది సోమవారం రోజున అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని పురాతన దేవాలయం అయిన లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో ఉదయం 9 గంటల నుండి డిజిటల్ స్క్రీన్‌పై అయోధ్య రామ మందిర ప్రత్యక్ష ప్రచారం, రామనామ భజన కార్యక్రమాలు అవనిగడ్డ భక్తమహాసయులు వీక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్తలు, అర్చకులు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం భక్తులందరికి తీర్ధప్రసాదం వినియోగం జరుగుతుందని కావున భక్తులందరూ పెద్ద ఎత్తున ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గోని కార్యక్రమాన్ని జయప్రదం చేసి స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

## కొల్లూరి పోరాటాలు ఎనలేనివి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి, మాజీ జడ్. పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు పోరాటాలు ఎనలేనివి అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కొల్లూరి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కొల్లూరి కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంకటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పార్టీ అధికారం కోల్పోయిన నాటి నుండి నేటి వరకు కొల్లూరి చేస్తున్న పోరాటాలు ఎనలేనివి అని ఆయన సేవలను కొనియాడారు. ప్రజల సమస్యలపై అధికార పార్టీ అరాచకపాలనపై నిత్యం పోరాటాలు చేస్తూ అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న కొల్లూరి వెంకటేశ్వరరావుతో కేక్ కట్ చేసి, తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీసులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవం విజయవంతం చేయండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ నగర నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో 125 అడుగులు, సుమారు 400 కోట్ల రూపాయల వ్యయంతో భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ స్మృతి వనం నిర్మించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19 వ తేది మధ్యాహ్నం 3 గంటలకు డా॥ బి ఆర్‌అంబేద్కర్ స్మృతి వనాన్ని ఆవిష్కరించనున్నారని అన్నారు. నియోజకవర్గం నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, అభిమానులు, పంచాయితీ వార్డు సభ్యులు, గృహసారధులు, వాలంటీర్లు, ముఖ్య నాయకులు, పార్టీ యువజన విభాగం, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూటికి 80 శాతం మంది పేదల జీవన విధానంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్మృతి వనంగా నామకరణం చేయడం రాష్ట్రానికే ఆదర్శం అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం చేస్తున్న కృషికి దేశంలోనే నెం 1 సిఎంగా పిలిపించుకుని రాష్ట్రానికి ఐకాన్‌గా స్మృతి వనం ఏర్పాటు చేయడం ఎంతో శుభ సూచికం అన్నారు. గడిచిన 58 నెలల్లో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీ నారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి గాజుల జయగోపాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేషన్ తీసుకునే గడువు ఒకరోజు పెంపు. .

**జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్.**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రతినెల 17వ తేదీ వరకు పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులు కొంతమంది వినియోగదారులు పొందలేకపోతున్నారనే విషయం దృష్టిలో పెట్టుకుని మరొక రోజు అదనంగా గడువు పెంచినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం, పంచదార, కందిపప్పు వంటి నిత్యవసర సరుకులను అందిస్తున్న ఆపరేటర్లు వారికి నిర్దేశించిన ప్రాంతాలలోని వార్డు సచివాలయాల వద్ద వాహనాల ద్వారా ఆయా ప్రాంతాలలోని కార్డుదారులకు రేషన్ సరుకులు అందించాలని ఈ ప్రకటనలో ఆదేశించారు. జిల్లాలోని రైస్ కార్డుదారులందరు ఈ అవకాశమును వినియోగించుకోవాలన్నారు. జిల్లా లోని రేషన్ పంపిణీ వాహనాల ఆపరేటర్లు నిత్యావసర సరుకుల పంపిణీని గురువారం మధ్యాహ్నం వరకు కార్డుదారుల ఇంటి వద్దకు, మధ్యాహ్నం నుండి గ్రామ/ వార్డు సచివాలయముల వద్ద మిగిలిన కార్డుదారులకు సమాచారము అందించి పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# చరిత్రలో మహత్తర ఘట్టంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



### "నభూతో న భవిష్యత్" అనిపించేలా పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నాం : జిల్లా కలెక్టరు ఎస్.డిల్లీ రావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలో ఈనెల 19వ తేదీన జరగనున్న స్వతంత్ర భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గతంలో ఎన్నడూ లేని రీతిలో ఒక మహోజ్వల ఘట్టంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగంతో ప్రజా ప్రతినిధులు కూడా కలసి వస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొంటున్న బహిరంగ సభ నిర్వహించే ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విగ్రహాన్ని ప్రతిష్టించిన స్వరాజ మైదానం ప్రాంగణాలను జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. గ్యాలరీల ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేకంగా అక్కడ జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. సభికుల రాకపోకలకు అనువైన రీతిలో మార్గాలు ఉండాలన్నారు. వేదికపై ఎటువంటి అసౌకర్యం లేకుండా అతిధులు ఆశీనులయ్యేలా అవసరమైన ఏర్పాట్లు, రాకపోకలను సూచించే బోర్డులు, ప్రవేశ ద్వారం వద్ద రక్షణ చర్యలు, మంచినీరు, సౌండ్ సిస్టం, వేదిక ముందు ఉండాల్సిన ఖాళీ స్థలం, ప్రసారమాధ్యమాల ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ ప్రముఖులకు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతున్న అంబేద్కర్ వాదులకు వేరువేరుగా క్రమ పద్ధతిలో కుర్చీ వరుసలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేదికకు దూరంగా ఉన్న వారు కూడా కార్యక్రమాన్ని ఆహ్లాదంగా వీక్షించేలా, గ్యాలరీల నుంచి కూడా చూసేందుకు వీలుగా ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంత భారీ కార్యక్రమం నగరంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం మనకు దక్కిన ఒక అద్వితీయమైన అవకాశంగా భావించి జిల్లా యంత్రాంగం ఈ మహత్తర కార్యక్రమం పూర్తయ్యేంతవరకు నిర్విరామంగా శ్రమిస్తోందన్నారు"నభూతో న భవిష్యత్" అనే స్థాయిలో ఈ కార్యక్రమ నిర్వహణ జరిగేలా ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రణాళిక తో చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్టేడియం పరిశీలన అనంతరం విగ్రహ ప్రతిష్టా ప్రాంగణంలో వివిధ స్థాయిల్లో జరుగుతున్న పనులను పరిశీలించి పనులు వేగంగా పూర్తయ్యేందుకు అవసరమైన సూచనలు చేశారు. బహిరంగ సభ అనంతరం ముఖ్యమంత్రి విగ్రహ ప్రతిష్ట ప్రాంగణానికి రానున్న దృష్ట్యా ప్రజల రద్దీ, భద్రత చర్యలు, సాధారణ పౌరులకు అసౌకర్యం లేకుండా అవసరమైన చర్యలపై కార్లకు సూచనలు చేశారు. ప్రతి అంశంలోనూ స్పష్టంగా ఉండాలని వివిధ శాఖల అధికారులకు జారీ చేశారు ఏ ఏ అధికారి ఎటువంటి బాధ్యత నిర్వహిస్తున్నారు అనే అంశంపై ఈ కార్యక్రమ భాగస్వాములుగా ఉన్న వారందరూ సమన్వయం చేసుకోవడం ద్వారా కార్యక్రమం నిర్వహణ విజయవంతంగా పూర్తి చేయొచ్చని చెప్పారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకు వివిధ స్థాయిల అధికారులు ఏర్పాట్ల పరిశీలన కోసం ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులతో చర్చించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురామ్.ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు తూర్పు నియోజక వర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, నగరపాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి సమాధి కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సమాధి కట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల పేరు ఎత్తే అర్హత కూడా వైసిపి నేత బైరెడ్డి సిద్దార్ధరెడ్డికి లేదని చిట్టిబాబు అన్నారు. మంగళవారం కర్నూలులో జరిగిన సభలో బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ల పై అణుచిత వ్యాఖ్యలు చేసినందుకు బుధవారం సాయంత్రం వంతెన సెంటర్‌లో బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి చిత్రపటాలను తగులబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పని పూర్తిగా సర్దుమనిగిందని, తమ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలపై విమర్శలు చేస్తూ మిడియాలో కనిపిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ పూర్తిగా కనుమరుగు అవ్వడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి సెల్ జిల్లా నాయకులు ఆదినారాయణరావు, సీనియర్ నాయకులు మండలి రాంమోహన్‌రావు, బచ్చు రఘునాథ్, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.



## గ్రామాల నుండి పట్టణాలకు ప్రయాణం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** హిందువులకు పెద్ద, అతి ముఖ్యమైన సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని గ్రామాలకు పట్టణాల నుండి వచ్చిన బంధువులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాదుకు తిరుగు ప్రాయణం అయ్యారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని 3 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో పట్టణవాసులతో కలకలలాడాయి. వీటితో పాటు సాంప్రదాయ క్రీడలను నిర్వహించాల్సిన పోలీసు, రెవెన్యూ సిబ్బంది కళ్ళు మూసుకోవడంతో దివిసీమ వ్యాప్తంగా జూద క్రీడలు పెద్ద ఎత్తున నిర్వహించడంతో ఒక్క దివిసీమలోనే కొట్లాది రూపాయలు చేతులు మారగా వేలాది కోళ్ళు వీరమరణం పొందాయి. బుధవారం నుండే ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయనుండటంతో ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం మన రాష్ట్ర వ్యాప్తంగా 18 వ తేది గురువారం వరకు సెలవులు ప్రకటించడంతో బుధవారం పులిగడ్డ టోల్‌గేట్ వద్ద తిరుగు ప్రయాణం అయిన వాహనాలు బారులు తీరాయి.

# ప్రాచీన సాంస్కృతి,కళలను కాపాడడం అందరి బాధ్యత

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన సంస్కృతీ,సాంప్రదాయాలకు నిలయ మైన భారతదేశములో అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) అన్నారు. కోడూరు మండల జనసేన, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఊరు - మన ఆట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముగింపు సందర్భంగా మంగళవారం రాత్రి సాలెంపాలెం శివకృష్ణ కోలాటం బృందం గంగానమ్మ గుడి వద్ద నుండి కోడూరు ప్రధాన సెంటర్ వరకు సాగిన మురళి కోలాటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. మురళి కోలాటం లో పాల్గొన్న వారికి జనసేన నాయకులు మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాదివాడ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మన ఊరు మన ఆట లో భాగంగా గత మూడు రోజుల నుండి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మాదివాడ వెంకటకృష్ణ,టి ఎస్ ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావులను జనసేన టిడిపి నాయకులు ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పాలడుగు ఆనందరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన



పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, భాజపా కోడూరు మండల అధ్యక్షులు కొండవీటి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు లంకె భాస్కరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, సీనియర్ నాయకులు యర్రంశెట్టి దామోదర్ రావు, జరుగు ఆదినారాయణ, దాసరి వెంకటకృష్ణారావు, టిడిపి నేతలు బడే వీరబాబు, కాగిత రామారావు, పరిశె నాగమల్లేశ్వరరావు, నాగం బాపయ్య, జనసేన నేతలు మేడా పిచ్చయ్య, కొక్కిలిగడ్డ శీను, కోట సురేంద్ర, చందు రామాంజనేయు లు, కొప్పుల నరసింహం తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన టిడిపి నేతలు పాల్గొన్నారు.